# మరో కిసాన్

శ్రీధర్ దేశ్‌పాండే



సూర్యుడు నడినెత్తిమీదికచ్చిండు.

సాయన్న ఉసూరుమనుకుంట ఇంట్లకచ్చి ఆకిట్ల గొడవారన నీడకు ఉన్న నులక మంచం వాల్చుకుని వొరిగిండు.

సాయన్న పెయిల ఎట్లనో ఉన్నది.

మనుసు సుమారు వత్తలేదు.

స్మశానం కాన్నించి సీదా ఇంటికే వచ్చిండు.

కాల్లు కడుక్కుపందామన్న సోయిగూడ లేకుంట మంచం మీద వొరిగిండు.

అతని కండ్లల్ల భగభగ మండుతున్న కాష్టం మంటల వెలుగులు విరజిమ్ముతున్నయ్.

మంటల చిటపట చప్పుల్లే అతని చెవులల్ల మారు మోగుతున్నయ్. స్మశానం కాడ్నించి అందరూ ఎల్లి పోయినా కాష్టంకు కొంచెం దూరంగ మామిడిచెట్టు కింద కూసోని కాలుతున్న కాష్టంనే సూడవట్టిండు. అట్ల ఎంతసేపున్నడో అతనికే ఎర్కలేదు. ఎప్పుడో సోయిలకచ్చి లేచి ఇంటిదారి వట్టిండు. ఇంటికచ్చేటా ల్లకు ఈయాలయ్యింది.

ఆకిట్ల అలికిడి విన్న సాయన్న భార్య గంగమ్మ లోపట్నించి ఆకిట్లకు వచ్చింది. నులకమంచంల పండుకొని ఎటో చూస్తున్న మొగుడ్ని చూసింది. భార్య దగ్గరికి వచ్చినా సాయన్నలో చలనం లేదు. కండ్లు తెరి చే ఉన్నయ్‌గాని అతనికి ఏమీ కన్పిస్తున్నట్టు లేదు. కండ్లు చింతనిప్పుల్లెక్క ఎర్రగ ఉన్నయి.

"గిపుడా ఇంటికచ్చుడు? యాడికి వోతివి?" గంగమ్మ మొగుడ్ని పలకరించింది. సాయన్న ఏమీ మాట్లాడ లేదు.

"నిన్నే... మూగిముద్దలెక్క ఎటో సూస్కుంట పన్న వేంది? పానంగిట్ల మించిగ లేదా ఏంది?" అనుకుంట గంగమ్మ సాయన్న నుదురు మీద చెయ్యి వేసి చూసిం ది. సాయన్న పెయి వేడిగానే ఉన్నది.

"ఏంది ఉలకవ్ పలకవ్. పగలు నడినెత్తిమీదికచ్చె. గిప్పుడా ఇంటికచ్చుడు? ఎటువొతివి?" గంగమ్మ మర్లా అడిగింది.

ఇగ సాయన్న సోయిలకు వచ్చి గంగమ్మకు జవాబి వ్వక తప్పలేదు.

"గా గురుడోల్ల లింగరెడ్డి పోయిండు గదనె. నీకు ఎర్కలేదా ఏంది? పుర్గుల మందు తాగిండంట. చూడ నీకివోయి అట్నుంచటే సావుజేసి వచ్చిన. ఉన్నోల్లయి లేనోల్లయి అందరి బత్కులు మన్నుపాలు గావట్టె" అన్న డు సాయన్న.

గంగమ్మ గుండె గుభేలుమన్నది.

"ఆల్లు ఉన్నోల్లెగద! గాయినకేం గాచారం వట్టింది పుర్గుల మందు తాగి సచ్చిపోనీకి...?" గంగమ్మ.

"గాచారమే మల్ల. యవుసం చేసేటాన్కి పంటరాక పోతే గాచారంగాక ఇంకేమిడ్డి. ఆల్లకు నీరుడు నూట యాభై కుంటల్ల పత్తి ఎల్లింది. ఇయ్యేడు! పదికుంటల్లు నుగ గగనమాయె. ఫికర్ చేసిచేసి పిసోనిలెక్క చేన్లకి ఇంటికి దిర్గుడు. నిన్న రాత్రి పుర్గుల మందు తాగిండం ట. తెల్లారి జల్దిలేసి చేన్లకి ఉరికేటోడు ఇయ్యాల్లేంది, ఎనిమిదయిన ఇంకా లెవ్వకపాయే అని కొడుకు దగ్గరికి వోయి చూసేటాల్లకు ఏమున్నది! పెయంత నీలం రంగులకు మారిపాయె. ముట్టుకుంటె పెయంత సల్లవ డ్డది. కట్టెలెక్కయిపోయిండు. ఇగ సచ్చిండని కిందేసి పాలోల్లకు బిడ్డలకు కవరు బంపిరి. ఇజ్జత్ కబ్రా అయి తదని మందు దాగిండని ఎవలకు చెప్పలె. గని మంది గట్లనే అనుకోవట్టిన్రు..." సాయన్న చెప్తనే ఉన్నడు. గంగమ్మ ఆ పని ఈ పని చేసుకుంట ఇంట్లున్నది.

"ఇగలెవ్వు. కాటికివోయి కాల్లుసుగ కడుక్కున్నట్లు లెవ్వు. కాల్లుసేతులు కడుక్కోని రా. బువ్వ దిందువుగ ని" అన్కుంట గంగమ్మ లోపట్కివోయింది.

తల్లెనిండ జొన్నగట్క, పప్పు ఇంత ఎల్లిగడ్డ కారం ఎస్కచ్చి పెట్టింది. చెంబుల నీల్లు వెట్టింది. సాయన్న తిననీకి కూసున్నడు. "నువ్వు తినవానే?" అన్నడు బుక్క నోట్ల వెట్టుకుంట.

> **ఊల్లె తనలెక్క చిన్నచిన్న రైతులు పంటలు పండక అప్పులపాలై భూములమ్ముకోని జీతాలకు కుదురుకున్నరు. వేరే ఊల్లల్ల పుర్గుల మందు దాగి తూలాన మందే సచ్చిపోతున్నరని పేపర్లు రాస్తనే ఉన్నయి. లింగరెడ్డి సావే తమ ఊల్లె అసుంటి సావు మొదటిది**

"ఇంతసేపు ఆగుతనా? నువ్వేమో రాకపోతివి. నాకే మో ఆకలి గావట్టె. సూసిసూసి తినేసిన..." అన్నది గంగమ్మ.

సప్పుడు జెయ్యకుంట బువ్వతినేసి సాయన్న మల్లా ఆకిట్ల మంచం మీద గూసున్నడు. గిప్పుడు పట్టపగలు సాయన్న ఇంట్లో ఉండే మనిషే గాదు. పొద్దుగాల్నే సద్దిగట్టుకోని చేన్లకి పోతడు. ఇయ్యాల్ల లింగరెడ్డి సావు తనని ఎటూ సుమారు వట్టకుంట చేసింది. చేన్లకి పోబుద్దిగాలేదు. అయినా పోయి ఏం జేసుడు? ఐదు ఎకురాల భూమిల మూడు ఎకురాలు పత్తి ఏసిండు. పత్తితోని బొగర్లు ఏసిండు. మిగిలిన రెండిట్ల జొన్నలు మినుములు పెసల్లు ఏసిండు. పత్తి! ఏం పంటనో ఏందో? ఎక్కడలేని పురుగులు. మందుగొట్టకుంటె పంటని సత్రాల్‌చేసి పరేస్తయి. మందులు గొందా మంటె పిరమంటె పిరం. సావుకారు ఉద్దెరకు ఇస్తడు. ఇంతజేసి పంట వస్తదా అంటె భరోసా లేదు. ఆనలువ డి కాలం మంచిగుంటె పంట ఎల్తది. గప్పుడు పత్తికి ధర పల్కదు. పంటరాని కాలంల ధరలు ఎక్కువైత య్. ఈ పత్తుల ధరలు ఎక్కిచ్చేటోడు దించేటో డు ఎవలో దాని కతేందో కార్కానేందో రైతు లకు తెల్వది. వాల్లకి తెల్సింది ఒక్కటే. పంటవస్తే ధర పల్కదు. పంటరానపుడు ధరపల్కుతది. ఆఖిరికచ్చేటాల్లకు సౌకా రికి బాకీ తేల్తరు. ఒగల్లదేమి! ఊర్లె అంద రిది గిదే పరిస్థితి.

సాయన్నకు పత్తిపంట మీద ఇప్పటికే ఇరవైవేలు కర్చయింది. పంట ఎల్లేటట్టు లేదు. పత్తిచెట్లు ఏపుగనే పెర్గినయ్‌గని ఇంకా పూత లేదు. కాత లేదు. ఈసారి సుగ సౌకారికి బాకీ తేలుడు తప్పేటట్టు లేదు. నీరుటి పంట మీద బాకీ రెండు వేలు. ఇయ్యేడు బిడ్డ పెండ్లికి చేసిన పదివేల అంజుమన్ బాకీ అట్టనే ఉన్నది. ఈసారి పత్తిపంట మీద గీ బాకీలన్ని చుక్త చేసి పారేయ్యాలని ఆశపడ్డడు. గందుకే భాగ్గ పంటత్తదని సౌకారి చెప్పితే గవ్వేందో కొత్త ఇత్నాలు కొనక్కచ్చి ఏసిం డు. లింగరెడ్డి సుగ గవ్వే ఇత్నాలు ఏసిం డు. గిదంత యాదికచ్చి సాయన్నకు చేన్లకు పోబుద్దిగాదు. పోకుంట ఉండలే డు. పెద్దపోరడు అశోకడ్ని యవుసంల తనకు తోడుం టడని ఉంచుకున్నడు. చిన్నపోరడు మురళి బడికి పోతు న్నడు. ఈల్లిద్దరి నడ్మల గౌరి. మొన్నటి ఎండకాలంల లగ్గం జేసిండు.

ఊల్లె తనలెక్క చిన్నచిన్న రైతులు పంటలు పండక అప్పులపాలై భూములమ్ముకోని జీతాలకు కుదురుకున్న రు. వేరే ఊల్లల్ల పుర్గుల మందు దాగి తూలాస మందే సచ్చిపోతున్నరని పేపర్లు రాస్తనే ఉన్నయి. లింగరెడ్డి సావే తమ ఊల్లె అసుంటి సావు మొదటిది. గందుకనే సాయన్న మతిలమతి లేకుంట తాయిమాయి అవుతు న్నడు. గిట్ల పుర్గుల మందులు దాగి సచ్చుడు ఎన్కట లెవ్వు. ఇది ఏకాడికి తీస్కపోతదో ఏందో? ఉన్న భూమి అమ్ముడో మల్ల పుర్గుల మందు తాగి సచ్చుడో... ఎట్ల? అనుకుంట మంచంల వొరిగిండు సాయన్న. కునుకు వట్టక అటుఇటు బొర్లుతనే ఉన్నడు.

పొద్దుగూకి సీకట్లు ముసురుకోవట్టినయి. సాయన్న పెద్దకొడుకు అశోకు ఇంటికచ్చిండు. తల్లితో ముచ్చట్లా డుకుంట బువ్వకు గూసున్నడు. సాయన్న మంచంలకె ల్లి లేసి ఇంట్లకు పోవాలనుకొని ఏమనుకున్నడో ఏమో చెప్పులు తొడుక్కోని అవుతల వడ్డడు. సీదా బుక్కోల్ల యాపచెట్టుకాడికి పోయిండు. ఇద్దరు ముగ్గురు పెద్దమ నుషులు బీడీలు దాక్కుంట ముచ్చట్లాడుకుంటున్నరు. యాపచెట్టు చుట్టూతా గద్దె. యాపచెట్టు బుక్కగులాలు

తయారుచేసి ఇంటింటికి ఇచ్చే బుక్కోల్ల ఇంటిముంగటు న్నది. దాన్ని గండుకే బుక్కోల్ల యాపచెట్టంటరు. చీకటి పడంగనే బువ్వ దినేసి ముచ్చట్లకు అక్కడికే వస్తరు రైతులు. ఇక లోకాభిరామాయణం షురు అవుతది. ఊల్లె సాగుతున్న యవుసాల దగ్గర్నుంచి మొదలుపెట్టె ఊల్లె సావులు పెండ్లిల్లు పంచాతుల కాన్నించి పార్టీల అన్నల రాజకీయాల దాంక ఒగలకు తెల్సింది ఒగలకు చెప్పుకుంటరు. ఆడ్నే ప్రజాభిప్రాయం రూపుదిద్దుకుంట ది. ఊరి మూలమూలకి పాకిపోతది.

సాయన్న యాపచెట్టుకాడికి పోయేటాల్లకు గూండ్లోల్ల అడెల్లు, కాపోల్ల భోజన్న ఇంకిద్దరు ముచ్చట్లాడుకుంటు న్నరు. అడెల్లు యవుసం బందుజేసి మేకలు కాసుకుం టున్నడు. భోజన్న యవుసం కొడుకులకప్పగించి నిశ్చిం తగున్నడు. సాయన్న వాండ్లతోగల్సి గద్దె మీద కూసున్న డు. వాల్ల ముచ్చట్లన్నీ లింగారెడ్డి సావు చుట్టూత తిర్గుతు న్నయి.

"ఏమన్నగాని లింగరెడ్డిది అన్యాయపు సావే" అన్నడు భోజన్న.

"డెబ్బయ్ ఎకురాల భూమున్నోనికే గీగతి వద్దే ఇగ మిగిలినోల్ల సంగతేంగావాల్నో సమజువట్టకచ్చింది" అడెల్లు.

"నీదేమిరోయ్ యవుసమా గివుసమా! యవుసం బందుపెట్టి మ్యాకలు కాయవడ్తివి. మా అందరికన్న నీ పనివరసనే ఠీకున్నది. మోయెడు రెండు మ్యాకలు గొంటివి. ఇప్పుడు జోడు పన్నెండు మ్యాకలాయె. ఒక్కొక్క మ్యాక ఎంతలేదన్న వదియేన్నూర్లు పలుకుత ది. నెలకొక్కటి అమ్ముకున్నా దినాలెల్లిపోతయి" భోజన్న.

"ఆఁ! నువ్వు గట్లనే అంటవుగని. మ్యాకలు గాసేటో న్ని నా తిప్పలు నాకెర్క. జంగ్లాతోల్లతోని నేనెంత తిప్ప లు వడ్తనో మీకేమెర్క. మ్యాకల పట్టీ గట్టకుంటె అడ్వి లకు అడుగువెట్టనివ్వరు. మీదికెల్లి గీనడ్మల మ్యాకలు పెంచుడే బందువెట్టాలని సర్కారు జెప్తున్నదట. మ్యాకలతోనే అడ్వంత సత్తెనాశ్ అవుతున్నదం ట. ఏమన్నగాని గని గీ యవుసం కంటె జరం త మంచిగనే ఉన్నదే..." అడెల్లు.

"మా కాలంల మేం యవుసాలు జేసే టప్పుడు గీ మందులు యాడివి? గీ యూరియాలు డిఏపీలు యాడివి? ఇప్పటిలెక్కనా? ఆనలు పుల్లు పడ్తుం టె. గిట్ల గింజలు పడేస్తే పుట్లకొద్ది జొన్నలు పండెట్వి. గోదలకు ముక్యార్ మ్యాత ఉండెడ్డి. మా కాలంల సుగ పత్తి పండిత్తురు. బూరు పత్తి. దానికి సుగ మందుల్లెవ్వ మాకుల్లెవ్వ. గీ హైబ్రీడ్ పత్తులకన్న గొంచెం తక్వచ్చినా ఎంతలేదన్నా ఎకురంకు రెండు మూడు కుంటలన్న వచ్చెట్వి. కర్చుసుగ తక్వ. అప్పట్ల కుంటల్‌కు ఐదునూర్లు ఆరునూర్లు ఉన్నగని పత్తులు గింత అన్యాలంగుండెట్వి గావు. మన ఊర్లె ఇప్పుడున్నట్టు అడ్తీలు సుగ లేకుండె. బండ్లల్ల పత్తులు నింపుకోని రెండొద్దుల గాసంగట్టుకోని పదిపదిహేను బండ్లు ఆదిలాబాద్‌కు పోతుంటిమి. బోథ్ పట్టిల అందరు ఆడికే పోయి అమ్మాలే. ఇట్ల బోథ్, కన్గుట్ట, సొనాల, కుప్పి మీదికెల్లి రాత్రంతా నడిస్తే తెల్లారటాకల్లా ఆదిలాబాద్ చేరుతుంటిమి. పగ లు పత్తిబండ్లు కాటాగాంగనే రసీదులు వట్టుకోని అందరం కల్సి వాపసు వత్తుంటిమి. అట్ల పత్తులు ఎల్లుడు అయిపోయిందాంక అయిదారు మాట్ల ఆదిలా బాద్‌కు బండ్లు గడ్తుంటిమి. కష్టపడ్డా గిట్ల బాకీలపాలు ఎన్నడూ గాలేదు. గీ గాచారం అంతా హెచ్‌ఫోర్ పత్తుల చ్చినంకనే షురు అయ్యింది. ఇత్నాలు కొనుడు కాడ్నించి తప్పలు షురు- ఈ పత్తులకి పురుగులు లావు. మందు లు గొట్టాలె. ఎరువులు వొయ్యాలె. ఈ పత్తులచ్చినంక యవుసం చేసేటోల్లు బర్బాద్ అయ్యిన్రు. సౌకార్లు లకృ తులైన్రు" భోజన్న తన గతాన్ని తవ్వి తియ్యవట్టిండు.

"గీ పత్తులేగాదే కాక, హైబ్రీడు ఇత్నాలు వచ్చినంక అన్ని పంటలు చేతికందకుండ పోయినయ్. ఏ పంటకు జూడు పుర్గులు. ఎన్కటికి లేని పుర్గులు ఇప్పుడెట్ల పుట్టుకచ్చినయో సమజుగాదు" సాయన్న.

> **మాలాస మంది బంగారం పండుతదని నమ్మి మోసపోయిన్రు. నిల్వెత్తు చెట్లు పెర్గినయ్‌గని చెట్టుకు ఒక్క కాయ రాలేదు. లింగరెడ్డి గద్వే ఇత్నాలు ఏసిండంట- చెట్లు ఏపుగ పెర్గవట్టినయ్ గని పూత లేదు కాత లేదు.**

"గా సంగతి సద్వుకున్నోల్లు జెప్పాలె. హైబ్రీడు ఇత్నా లు మంచివి గింజలు ఎక్వ పండుతయి అంటె మన ఇత్నాలు బందువెట్టి అవ్విట్నే ఏస్తున్నం. గింజలు ఎక్వపండుతున్నాగని అంతకెక్కువ కర్చులు పెర్గినయ్. ఇప్పుడు జూడు, మన పెజ్జొన్నలు ఉన్నప్పుడు ఎడ్లకు ఎంత మ్యాత ఉండేడ్డి. హైబ్రీడు జొన్నతోని చొప్పరాదు మన్ను రాదు. ఉత్త గింజలిస్తె ఎట్ల? మరి ఎడ్లకేం బెట్టా లె? ఎడ్ల దాన కోసం మీదికెల్లి కర్చుపెరిగె. ఇగో గిట్ల తీరుతీర్ల కర్చులు పెర్గినయి. యవుసందార్లకు సుమారు వట్టకుంటయ్యింది. ఎంతమంది యవుసాలు బందువె ట్టి జీతాలకుంటలేరు? దొరలైతే భుములు అమ్ముకోవట్టి న్రు..." భోజన్న చెప్పుకపోతున్నడు.




యాపచెట్టు సుట్టూ ఇంకింతమంది చేరిన్రు. సడకు మీద కరెంటు బుగ్గ ఉన్నా లేనట్లు వెలుగుతున్నది. సడక్కు అవుతల ఒగ వోటల్లో గుడ్డిదీపం వెలుగుతున్నది. పెగ్దే మీద చాయగి న్నె. గాలిగొట్టే పంపు కుర్‌కుర్ చప్పుళ్లు. వోటల్ బయట బెంచీల మీద చాయ దాక్కుంట కొందరు, బీడీలు దాక్కుంట ఇంకొందరు ముచ్చట్లాడుకుంటున్నరు.

గద్దె మీద జాగ సరిపోక ఇద్దరు ముగ్గురు కింద నేల మీద బండల మీద గూసున్నరు.

"అవుగని కాక! లింగరెడ్డి చేన్ల పత్తులు బగ్గ పెర్గినయి గదనే. నిల్వెడు ఎత్తు చెట్లు" సాయన్న.

సాయన్న చేను లింగరెడ్డి చేను పక్కనే. చేన్లకు పోయే దారిలో ఎవరి చేన్ల పంటలెట్లున్నయో సూస్కుంట తన చేన్ల పంటను పోల్చి సూసుకుని కుషీ అవుతడు. మంచిగ లేకపోతే నారిజయితడు.

"చెట్లు పెర్గితేందిరోయ్! చెట్టుకు పూలు రావాల్నా వద్దా. పూలు గాత్తే పూలనుంచి కాయలు వస్తయి. కాయ లు పల్గి పత్తెల్తది. ఇగొ గింత కతుంటది. ఇయ్యేడు గవ్వేందో కొంత ఇత్నాలు వచ్చినయ్ ఊల్లెకి. మాలాస మంది బంగారం పండుతదని నమ్మి మోసపోయిన్రు. నిల్వెత్తు చెట్లు పెర్గినయ్‌గని చెట్టుకు ఒక్క కాయ రాలే దు. లింగరెడ్డి గవ్వే ఇత్నాలు ఏసిండంట- చెట్లు ఏపుగ పెర్గవట్టినయ్ గని పూత లేదు కాత లేదు. పదెకురాల్లల్ల పత్తి ఏసిండు. మందు మాకులు కల్పులు అనేటాకల్ల ఎంత లేదన్నా నలభైయాభై వేలు కర్సువెట్టిండేమో. మల్ల ఫికరుండదారా? గా ఫికర్‌తోనే పిసలేసినట్లయి పుర్గుమందు దాగిండంట. ఎవలని నమ్మేటట్టు లేదు. జమాన ముంగట్లెక్క నియ్యతున్న జమాన గాదు. గటు వరంగల్ దిక్కు ఇసుంటి ఇత్నాలె సప్లయి అయినయట. మాలాస మంది గిట్లనే పుర్గుమందులు దాగి సస్తున్నర ని పేపర్లల్లల్ల రాత్తనే ఉన్నరు. ఇగ సర్కారేమో మంది సావంగ చూస్కుంట జేర్తది. మీదికెల్లి కరెంటు చార్జీలు బెంచె. డీజిల్ ధరలు పెంచె. అన్నిటి ధరలు మొగులు మీదున్నయి. బత్కుడు లావు కష్టంగున్నది. లింగరెడ్డి అసుంటోల్లే సావే నయమనుకోవట్రి. ఏమన్నగానిగని చిన్నపెద్ద అందరు యవుసందార్లకు కాలం మంచిగేం లేదు. అవురా వారీ సాయన్న! మీ చేన్ల పత్తులెట్లున్న య్‌రా?" లింగరెడ్డి చేను సాయన్న చేను పక్కపక్కనే అన్న సంగతి యాదికచ్చి సాయన్నని ఆరా దీసిండు భోజన్న.

యాపచెట్టుకాడ నడుస్తున్న ముచ్చట్లు సాయన్నకి సుకంగ ఏమీ లెవ్వు. కానీ తనలెక్కనే మాలాసమందికి నుక్సానయ్యిందని ఎర్కయి నిమ్మలంగున్నడు.

"గవ్వేనే లింగరెడ్డి కొన్న పత్తి సంచులే నేను కొనుక్కచ్చిన. మావోడు అద్దన్నా సౌకారి భరోసా ఇచ్చేడట్కే నాల్గు సంచులు కొనుక్కచ్చి ఏసినం. రెండెకురాల్లల్ల ఏసినం. చెట్లు మంచిగనే పెర్గిన య్. ఇంక పువ్వులు వత్తలేవేమిరా అనుకుంటనే ఉన్న. మందులకు ఇప్ప టిదాంక పదివేలు కర్చయినయి. ఇగో నువ్వు చెప్పినంక అవ్వి నకిలీవని ఎర్కయిం దే. ఇంగతేనన్నట్లు. ఎన్ని మందులు గొడ్తే ఏం ఫాయిదా...?" సాయన్నకు మాట పెగలక తాయి మాయిగావట్టిండు.

"ఫికర్‌జేత్తే అయిదాదిరా వారీ. ఫికర్‌జెయ్యకు. గటు వరంగల్ దిక్కు రైతులు సర్కార్‌ని గల్సి నకిలీ ఇత్నాలు సప్లయి జేసిన సౌకార్ల మీద ఇత్నాల కంపినీ మీద షికా యత్ చేసిన్రంట. అయిన నుక్సాన్ లెక్కగట్టి రైతులకు ఇప్పింతరంట. సుద్దాం ఏం జేత్తరో. మనూరి పేపర్లకి రాసే గా పోరడు రాపెల్లి శంకర్‌ని అడుగరాదుర్ర. అన్ని ముచ్చట్లు ఎర్కవుతయ్" భోజన్న సముదాయించిండు సాయన్నని.

ఇంతల్ల సాయన్న చిన్నకొడుకు ముర్లి వచ్చి "బావూ

అవ్వ బువ్వ తిందందుకు రమ్మన్నది" అని కవరు అందజేసి తుర్రుమన్నడు.

"అగో ఇంటికాన్నుంచి పిలుపచ్చిందిరో వారీ... ఇగ వో. మీ చిన్నోడు ఉషారున్నడ్రో. ఎన్నోదిరా?" భోజన్న.

"మూడోది" అనుకుంట భుజం మీది తువ్వాల దులుపుకుంట లేచి ఇంటిదారివట్టిండు.

సాయన్ననెత్తి నిండ భోజన్న చెప్పిన ముచ్చట్లే ఉన్నయి. నకిలీ ఇత్నాలు ఏసి నుక్సానైనోల్లకి సర్కారు ఏమన్న ఇప్పిస్తే మంచిగనే ఉండు. సౌకారి బాకీ, బిడ్డ లగ్గంకి తీస్కచ్చిన అంజుమన్ బాకీ గొంచెమన్న చుక్త జెయ్యచ్చు. ఎవలకు నుక్సానైంది? ఏంతైంది? ఇవ్వన్ని ముచ్చట్లు సర్కారుకు మనమే చెప్పాల్నా? ఆల్లే వచ్చి రాస్కపోతరా? సాయన్నకు పంటపోయిన ఫికర్ తగ్గి ఇగ నష్టపరిహారం ఎట్ల పొందాలనే ఫికర్ పట్టుకున్నది. ఆఖిరికి శంకర్‌సార్‌ని అడిగి ఎర్కజేసుకుందామనుకుని ఇంటికి చేరుకున్నడు.

ఇంటికి పోయేటాల్లకు పెద్దకొడుకు ఎడ్లకు చొప్ప వేస్తున్నడు. చిన్నకొడుకు కాపీల ఎందో రాసుకుంటున్నడు. భార్య గంగమ్మ అంటింట్ల పొయ్యికాడ జొన్నరొట్టెలు కాలుస్తున్నది. సాయన్న కాల్లు చేతులు కడుక్కోని పొయ్యికాడికి వచ్చి కూసున్నడు. తల్లెల ఏసిన గరంగరం జొన్నరొట్టెలు తిని లేచిండు. ఇంట్ల మంచం మీద గూసోని బీడీ ముట్టించి ఏం రాస్కుంటుండో చూద్దామని ముర్లివైపు తొంగి చూసిండు. ముర్లి అదేం పట్టించుకోకుండా రాస్తనే ఉన్నడు. సాయన్నకు వాడు రాస్తున్నదేందో సమజుగాక బీడీ దాక్కుంట మంచంల ఒరిగిండు. ఆలోచనలు చుట్టుముట్టంగ నిద్రలోకి జారుకున్నడు. అది కలత నిద్ర. దిమాగంత కల్లోల సముద్రం.

చలికాలం బోథ్ పట్టీల చలిలావు. అందుట్ల ఆనలు వద్ద సమ్మచ్చురం ఇంకింతెక్కువ. ఇయ్యేడు ఈ పట్టీల ఆనలు మస్తే వద్దయి. పెద్దాగు మూడుమాట్ల ఒడ్డెక్కి పారింది. సాయన్న తెల్లారి జల్దే లేస్తడు. బొగ్గుతోని పండ్లుతోమి ఆకిట్ల నీల్లపొయ్యికాడ సలికాగవట్టిండు. గంగమ్మ ఆకిట్ల కసువులూడ్చి అలుకుజల్లి ముగ్గులేసి బాసాండ్లు తోమేసింది. ఈలోపట అశోకడు పాలుపిండుకచ్చి తల్లికిచ్చిండు. గంగమ్మ చాయ ఎసరువెట్టింది. కోపుల చాయ వడపోసి ఆకిట్ల సలికాగుతున్న మొగనికి ఇచ్చింది.

సూర్యుడు మెల్లమెల్లగ మీదికస్తున్నడు. ఎండ ఆకిట్లకు రావట్టింది. సాయన్న పొయ్యికాడ్నించి లేచి ఎండల గూసున్నడు. అటుఇటు జూసిండు. ముర్లిగాడు కన్పియ్యలేదు.

"ముర్లిగాడు లెవ్వలేదానే" అడిగిండు గంగమ్మని.

"లెవ్వలె! సలికాలం దినాం లొల్లే. జల్ది లెవ్వడు బడికి తయారుగాడు" గంగమ్మ.

"జల్దీ లేపు. ఆనికి ఒగ పని చెప్పాలె" గంగమ్మకు పురమాయించిండు.

గొడ్సేపటికి ముర్లి కండ్లు నులుపుకుంట ఆకిట్లకు వచ్చి తండ్రి ముంగట నిలవడిండు.

"అరె ముర్లిగా జప్పన మొకం గడుక్కోని గా రాపెల్లి శంకర్‌సారు ఇంట్ల ఉన్నడోలేడో చూసిరాపో" అన్నడు సాయన్న.

"ఇత్నాల మందమే ఇస్తే ఏం ఫాయిదా సారూ. పంట మీద మందులు మాకులు, కల్పులు గీ కర్చులన్ని లెక్క దియ్యరా? మూడెకురాలు ఏసిన నాకే ఇరవేవేల కర్చయింది. అవుగని సారూ నుక్సానైనోల్ల పేర్లు మనమే రాసియ్యాల్నా లేక ఆల్లే అచ్చి రాస్కపోతరా..."



"ఇయ్యాల ఇత్వారం గదనే ఇంట్లనే ఉంటడు" జవాబిచ్చిండు ముర్లి.

"సూసిరమ్మంటె పది మాటలంటవేందిరో. నాకెర్కలేదా ఏంది ఇయ్యాల్ల ఇత్వారమని. పో. సత్రా పంద్రా వదరకుంట జప్పన చూసిరాపో" అని కసురుకుండు సాయన్న కొడుకుని.

ముర్లి జప్పన మొకం కడుక్కోని శంకర్ ఇంటికి ఇట్లవోయి అట్ల ఉన్నడని కవరు తీసుకచ్చిండు.

సాయన్న తువ్వాలు భుజం మీదేసుకోని చెప్పులు తొడుక్కోని హన్మాండ్ల గుడికాడున్న శంకరింటికి వోయిండు. శంకర్ తానం గీనం చేసి ఎటో పోనీకి తయారుగుండు. సాయన్న కోసం ఎదురుచూస్తూ ఆకిట్ల ఎండల గూసోని పేపరు సద్వుతున్నడు. సాయన్నని సుడంగనే-

"ఏందోయ్ సాయన్న! మీ చిన్నోడు వచ్చిచెప్పిండు. ఇగో నీ కోసమే కూసున్న ఎటూ వోకుంట" అన్నడు.

"ఏంలే సారూ! నీతోని ఒగ ముచ్చట చెప్పాలె" సాయన్న.

"అవుగని మీ చేన్ల పత్తులెట్లున్నయి సాయన్న?"

"గా ముచ్చట జెపుదామనే నీ కాడికి వచ్చిన సారూ. లింగారెడ్డి ఏసిన పత్తులే నేను సుగ ఏసిన. ఇవ్వి కొత్త ఇత్నాలు పంట భగ్గ వస్తదని సౌకారి జెప్పిండు. ఇయ్యేడు బాకీలన్ని చుక్త చేద్దామని ఆశవడ్తి. అవ్వి నకిలీవట గద. చెట్లు మావెర్గినయి గని పూత లేదు కాత లేదు. గా ఫికర్‌తోనే లింగారెడ్డి పుర్గుమందు తాగిండంట. నీకు ఎర్కలేందేం లేదు. గటు వరంగల్ దిక్కు ఇవ్వే ఇత్నాలు సప్లయి అయినయంట. గిట్ల నుక్సానైనోల్లకు సర్కారు పైసలు గిట్ల ఇస్తున్నరంట గద. గీ ముచ్చట నిన్నడుగుదామని వచ్చిన" చెప్పుకచ్చిందు సాయన్న.


"అవుఁ! నువ్విన్నది సయే గని అన్ని జిల్లాల్ల ఇస్తరా లేక ఒక్క వరంగల్ జిల్లా వాండ్లకే ఇస్తరా ఇంక పురీగా తెల్వది. కంపెని నుంచి నష్టపరిహారం ఇప్పిత్తమని మంత్రైతే చెప్పిండు. మరి నష్టపరిహారం ఇత్నాల మందమే ఇస్తరా లేక పంట ఎంత నుక్సానైందో లెక్కగట్టి ఇస్తరో సూడాలె" శంకర్.

"ఇత్నాల మందమే ఇస్తే ఏం ఫాయిదా సారూ. పంట మీద మందులు మాకులు, కల్పులు గీ కర్చులన్ని లెక్క దియ్యరా? మూడెకురాలు ఏసిన నాకే ఇరవైవేల కర్చయింది. అవుగని సారూ నుక్సానైనోల్ల పేర్లు మనమే రాసియ్యాల్నా లేక ఆల్లే అచ్చి రాస్కపోతరా..." సాయన్నకు అన్నీ అనుమానాలే.

"ఇగో సాయన్న! ఇది సర్కారు పని. ఆల్లు చెప్తరు ఒకటి. చేస్తరు ఇంకొకటి. నష్టపరిహారం ఇప్పిత్తమని అన్నరుగని గా పైసలు యవుసందార్ల చేతుల్ల పడేదాంక నమ్మికతోని ఉండొద్దు. నువ్వు పెద్దమనిషివి. నీకు నేను జెప్పేదేమున్నది. ఊల్లె నీ అసుంటోల్లు అందరుగల్సి ఎమ్మార్వోకి కలెక్టర్‌కి దర్‌కాస్తులు ఇస్తె మీ సంగతి సర్కారుకు తెలుస్తది. పేపర్ల సుగ గీ సంగతి రావాలే. గప్పుడు మన ఊరు సుగ సర్కారు నజర్‌ల వడ్తది" శంకర్.

"మరి లింగారెడ్డి పుర్గుమందు దాగే సచ్చిండని మంది అనుకోవట్టిరు. మీరేమో పేపర్ల గీ ముచ్చట రాయలేదు" సాయన్న ఆరా తీసిండు.

"రాస్తమనే చెప్పినం గని కుటింబం ఇజ్జత్ కరాబ్ అయితదని వాల్లు వద్దంటె వద్దన్నరు. వాల్లు వద్దంటె మేమెట్ల రాస్తం. అట్ల సస్తె పోలీసు కేసవుతది. పంచనామా చేస్తరు. పోస్టుమార్టమ్ చేస్తరు. గీ తతంగమంతా ఉంటది. మీదికెల్లి కుటింబం బద్నాం అయితదని వాల్లు వద్దన్నరు. ఇగ మేం సుగ గమ్మునున్నం. గసుంటి ముచ్చట్లు రాయకుంట ఎట్లుంటం? ఇగ మేమున్నదెందుకు? గా వార్తగిట్ల వచ్చుంటె మన ఊరు సుగ పేపర్లకెక్కి సర్కారు నజర్‌ల వడ్తుండె. ఇప్పట్కే మయ్యింది సాయన్న నకిలీ ఇత్నాలు ఏవలెవలేసిర్రో జర ఆరాదీసి పదిమందిని గూడ్పుకోని ఎమ్మార్వోకు కలెక్టర్‌కు పిటిషన్ పెట్టుర్రి..." నష్టపరిహారం పూర్వపరాలు అన్నీ చెప్పుకచ్చిండు శంకర్.



## ఫ్రిజ్ వాడకంలో మెళకువలు

రిఫ్రిజిరేటర్ వచ్చిన తరువాత ఎటువంటి సమస్య లేకుండా పోయింది. కూరగాయలు, పండ్లు, కూరలు పాడవకుండా ఉండటమే కాకుండా చల్లటినీళ్ళు తాగుతుంటే హాయిగా ఉంది కానీ, ఈ కరెంట్‌బిల్లు ఈ మధ్యబాగా ఎక్కువగా వస్తుంది. కంపెనీ రిఫ్రిజిరేటర్ అయినా ఈ సమస్య ఏంటో అర్థంకావట్లేదు. అమ్మేటపుడు సవాలక్ష చెప్తున్నారని నిట్టూర్పులు విడవటం వల్ల సమస్య పరిష్కారం కాదు. కంపెనీ మీద అపవాదు మోపేముందు సరిగా రిఫ్రిజిరేటర్‌ను వాడుతున్నామా లేదా అనేది ఆలోచించాలి.

* రిఫ్రిజిరేటర్‌ను తెచ్చిన కొత్తలో ఎంత జాగ్రత్తగా వాడతారో అంతే జాగ్రత్తగా ఎప్పుడూ వాడాలి. కొత్త మోజులో అవసరం ఉన్నా లేకపోయినా అన్ని పదార్థాలను పెడుతుంటారు. దీనివల్ల లోడ్ ఎక్కువగా పడుతుంది. దాంతో కరెంట్ ఎక్కువగా కాలుతుంది.

* చిన్నపిల్లలు పని వున్నా లేకపోయినా ఫ్రిజ్ డోర్ తీస్తుంటారు. దీనివల్ల ఎక్కువ కరెంట్ కాలుతుంది.

* ఎలక్ట్రిక్ వస్తువులను వేటినైనా జాగ్రత్తగా వాడుకుంటూ. కనీసం సంవత్సరానికొకసారైనా సర్వీసింగ్‌చేయించాలి.

* సాధారణంగా ఫ్రిజ్‌కు కరెంట్‌ను 24 గంటలు వేసి వుంచుతారు. అలాకాకుండా అర్థరాత్రి లేచినప్పుడు స్విచ్ తీసివేయాలి. మళ్ళీ పొద్దున్న లేచిన తరువాత ఆన్ వేసుకోవచ్చు. ఇలాచేయటం వల్ల పదార్థాలు పాడవ్వవు.

* ఫ్రీజర్‌లో ఐస్ ఎక్కువగాఉంటే హెయిర్‌డ్రయ్యర్ పెట్టి తొలగించవచ్చు.

– కిరణ్మయి

ఇవన్నీ విన్న సాయన్నకు ఇది అయ్యే పనికాదన్పించింది. నష్టపరిహారం దొర్కుతుందన్న ఆశ అటకెక్కింది. రానీ రాకపోనీ. సారు జెప్పినట్లు ఎమ్మార్వోకు దర్‌కాస్తు ఇద్దామని మనుసుల అనుకున్నడు. అయినా అనుమానం గుండెని పిండేస్తున్నది సాయన్నని.

"పైసలు ఇస్తరంటవా సారూ" అనడిగిండు.

"గీ సర్కారు మీద ఆశవెట్టుకుంటె అయితాది సాయన్న. వాల్లు చెప్పినట్టు చేస్తే మన బత్కులు గిట్లెందుకుంటయ్? నువ్వన్నట్టు నకిలీ ఇత్నాలు ఏసి మోసపోయినోల్లు మాలాస మందే ఉన్నారు. మాలాస మంది పుర్గు మందులు దాగి ఆత్మహత్యలు చేసుకుంటున్రు. సర్కారుకు చీమకుట్టినట్లు సుగలేదు. ఆత్మహత్యలు నిజమేనట గని పంటనష్టం వల్ల కాదట. పార్టీల మంది లొల్లివెట్టుడికి నష్టపరిహారం ఇప్పిత్తమంటున్రు. ఇప్పిత్తెగన్క మంచిగనే ఉంటది. గని అందర్కి ఇస్తరా అంటె చెప్పరాదు. ఇస్తె మాత్రం మొదాలు సచ్చినోల్లకే ఇస్తరు" వివరించిండు శంకర్.

"మంచిది మల్ల ఇగ నడుస్త సారూ" అనుకుంట లేచిండు సాయన్న. ఎండ ఎక్కువయి పెయి చురుక్కుమంటుంటె పేపరు మడ్సుకోని ఇంట్లకి వోయిండు శంకర్.

ఇంటిదిక్కు సాయన్న నడుస్తున్నడు. అలవాటుకొద్ది సాయన్న అడుగులు తప్పుతలెవ్వు. కాని అతని దిమాగంతా పిసపిస అయిపోయింది. సర్కారు నష్టపరిహారం ఇప్పిత్తనని అంటున్నదిగని అది ఎప్పటికందునో ఏమో. సౌకారి నిరుటి బాకీ రెండువేలు! బిడ్డ లగ్గంకయిన అంజుమన్ బాకీ!! ఇయ్యేడు పంటమీదయిన ఇరవైవేల కర్చు!!! ఇగేం జేతు? భూమి అమ్మవద్దదేమో! భూమమ్మితే ఇగేంజేసుడు? ఎట్ల బత్కుడు? ఎవలకన్న జీతం కుదరాలె. తాత తండ్రుల కాడ్నించి తమ వంశంల అందరూ యవుసం జేసుకోని బత్కినోల్లే. ఇపుడు నేను నా ఎన్క నా కొడ్కులు జీతగాల్లుగా బత్కాలె. ధూత్ నీయవ్వ! పూలమ్మినకాడ కట్టెలమ్ముకున్న దాన్కంటె సచ్చింది మేలు. ఏమన్నగాని భూమి అమ్మద్దు. నా కొడ్కులు జీతముండద్దు.

ఏదో పైసలా చేసుకున్నట్లు సీదా బజార్ల తను ఉద్దెరపెట్టుకున్న సౌకారి కాడికే పోయిండు. సౌకారిని అడిగి పుర్గుమందు డబ్బా కొన్నడు. సౌకారి సాయన్న ఖాతాల రాసుకున్నడు. సాయన్న మందు డబ్బా తువ్వాల్ల మడ్సుకోని ఇంటిదారి వట్టిండు.

ఇంటికి వచ్చేటాల్లకి కొడుకు అశోకడు చేన్లకివోయిండు. గంగమ్మ ఇంటిని సౌరిచ్చుకుంటున్నది.

"అశోకడు చేన్లకి వోయిండానే?" భార్యని ఆరా దీసిండు సాయన్న.

"గిప్పటిదాంక ఉంటాడు! గంటసేపాయె ఆడువోయి. సద్దులు గట్టిన తానం గీనం జేసి సద్దులు తీస్కపోరాదు" అన్నది గంగమ్మ.

సాయన్న సప్పుడు జెయ్యకుంట తానంజేసి బువ్వదిన్నడు. బువ్వదిని సద్దుల మూటలు తీసుకోని మందుడబ్బా ఉన్న తువ్వాల భుజం మీదేసుకోని చేన్లకి బయలుదేరిండు. పెద్దర్వాజ దాటిండుగాని కాల్లు కదుల్తలెవ్వు. పెయంత చెమటలు వట్టినయి. రెన్నిమిషాలు అట్లనే నిలవడి సద్దులు తువ్వాల ఆడ్నే పడేసి ఇంట్లకచ్చి మంచంల గూసున్నడు. గొడ్సేపయినంక సటుక్కున లేచి అంటిట్లకు వొయిండు. గంగమ్మ లేదు. ఇంటెన్క నూతికాడ సప్పుడు ఇన్పిస్తున్నది. అంటిల్లు దాటి నూతికాడికి వొయిండు. సాయన్నని జూసింది గంగమ్మ.

"ఇంక వోలె సేన్లకు. ఇంట్లనే మున్గిసేరినవ్" పలకరించింది గంగమ్మ. సాయన్నకి ఎం జెప్పాల్నో తోచలేదు. "ఇగో పోతున్న" అన్కుంట ఇంట్లకచ్చిండు. ఏమనుకున్నడో ఏమో దబదబ పెద్దర్వాజ కాడ ఇడ్సిపెట్టిన సద్దులు, తువ్వాల ల్యావట్టుకోని ఆకిట్లకి వచ్చిండు. ఇంటికి రెండిండ్ల అవుతల ముర్లిగాడు దోస్తులతోని గోలీలు ఆడుకోవట్టిండు.



ఆన్ని సూస్కుంట రెన్నిమిషాలు నిలవడిండు.

ఉన్నట్టుండి "అరె ముర్లిగా ఇట్రారా" అని గట్టిగ పిల్చిండు తండ్రి పిలుపు విని ఉరుక్కుంట వచ్చి "ఏందే బాపు" అన్కుంట దగ్గిర నిలవడిండు. సాయన్న ముర్లి తలమీద చెయివేసి దగ్గరికి అలుముకున్నడు. ఈపు పుణకవట్టిండు. జేబుల నుంచి ఒక రూపాయి బంది తీసి ముర్లిగాని చేతిలవెట్టి "బగ్గ సద్వకోవాలా వారీ. దినంసారా గోలీలాడుకుంట చేరకు. అవ్వను సతాయించద్దు. అన్న జెప్పినట్లు ఇనావె. నేన్పోతున్ను. ఇన్నవా?" అని వాడి జవాబు కోసం సూడకుంట దబదబ చేన్లకి దారితీసింది.

> **ఏపుగ పెర్గిన పత్తిచేను! వట్టిపోయిన పత్తిచేను. ఈ నేలతల్లి తనను మోసం చెయ్యలేదు. తనను మోసం చేసినోల్లు ఎవలో ఎక్కడుంటరో తనకెర్క లేదు. ఈ మోసగాల్ల పనివట్టేటోడు ఎవలన్న ఉన్నర ఈ దునియాల?**

ముర్లిగాడు అరచేతిల రూపాయి బంది సూస్కంటనే తండ్రి మాటలకు తలూపిండు. తండ్రి అటుపోంగనే మల్లా ఉరుక్కుంట వోయి దోస్తులతోని గల్సిండు.

చేన్ల సద్దులు తినే చింతచెట్టు కింద గూసున్నడు. అశోకు తండ్రి సద్దులు దెచ్చిన సంగతి గమనించిండు. సూర్యుడు నడినెత్తిమీది కచ్చినంక పని ఆపి ఎడ్లని మ్యాతకు వదిలి చింతచెట్టు కిందకు వచ్చిండు. సద్దిమూట ఇప్పి జొన్నరొట్టె తినసాగిండు.

"వారీ అశోకా! పత్తికి అయిన నుక్సానుకు సర్కారు గిట్ల పైసలిస్తె పుజుల్ కర్చులు చెయ్యకుంట సౌకారి బాకీలు, అంజుమన్ బాకీలు దీర్చు ఇన్నవా?" అన్నడు కొడుకుతోని సాయన్న.

"ఏందే బాపూ గవ్వన్ని నాకు జెప్తున్నవేందే. పైసల్ గిట్ల అస్తె నువ్వుండవా ఏంది?"

"ఊకెనే జెప్తున్నరా? బాకీలు గీకీలు ఏమున్నయో ఎవలెవలకి ఇయ్యాల్నో నీకు సుగ ఎర్కుండాలె గదగందుకు చెప్తున్న. ఇంకొక ముచ్చట. తమ్ముడ్ని బాగ సద్వించాలె. ఎన్ని తిప్పలు ఎదురువడ్డా భూమి అమ్మొద్దు. భూమినమ్ముకున్నోడు కన్నతల్లినమ్ముకున్నట్లేరా వారీ? ఇన్నవా? మన తాతలు తండ్రులు అంతా భూమిని నమ్ముకోని బత్కినోల్లె. మనం సుగ గట్లనే బత్కాలె" తండ్రి గివ్వన్ని ముచ్చట్లు తనకెందుకు చెప్తున్నడో అశోకనికి సమజువట్టకచ్చింది. ఇయ్యాల బాపు ఎందేందో ఇచిత్రంగ మాట్లాడుతున్నడేంది అన్కుంట సద్ది తిన్నడు. లేచి పోతాపోతా "పెయిల గిట్ల సుస్తిగుంటె ఇంటికి పోరాదే" అన్నడు తండ్రిని ఉద్దేశించి. తండ్రి జవాబియ్యలేదు. అశోకడు పనికి ఎల్లిపోయిండు. సాయన్న కొడుకునే చూస్కుంట గూసున్నడు. మనసు ఈ లోకంల లేదు. లోపటంతా మండుతున్న కాష్టం చిటపటలు. ఈ మట్టితో తన అనుబంధాన్ని నెమరువేస్కుంటున్నడు. ఈ మట్టి తమ చేతుల్లోంచి జారిపోవద్దనే తను ఈ ఫైసలా చేసిండు.

సూర్యుడు పడమటి కొండల్లోకి కుంగుతున్నడు. అశోకు పని బందువెట్టి బర్రెకు గడ్డిమోపు ఎడ్లకు చొప్ప బండిమీదేసుకోని బండి గట్టుకోని బయలుదేరిండు. చింతచెట్టుకాడికి వచ్చి చూస్తే తండ్రి లేడు. ఇంటికి వోయిండనుకొని "ఛల్ బక్కా" అనుకుంట ఎడ్లని అదిలించిండు. బండి చేను దూరలు దాటి ఊరి బాటవట్టింది.

సాయన్న చేనంత కలియదిర్గిండు. నిలువెత్తు పత్తిచెట్ల నడ్మ సాయన్న కన్పియ్యలేదు అశోకనికి. పత్తిచేనుని చూస్తే సాయన్న గుండె బరువెక్కింది. ఏపుగ పెర్గిన పత్తిచేను! వట్టిపోయిన పత్తిచేను. ఈ నేలతల్లి తనను మోసం చెయ్యలేదు. తనను మోసం చేసినోల్లు ఎవలో ఎక్కడుంటరో తనకెర్క లేదు. ఈ మోసగాల్ల పనివట్టేటోడు ఎవలన్న ఉన్నర ఈ దునియాల?

పచ్చాపచ్చని పత్తిచేను నడిమిట్ల భగభగమండుతున్న సాయన్న. అసహాయశూరుడు. ఒగ నాదాన్ కిసాన్. ఈ దేశానికి వెన్నెముక. బంగారు కలల బేహారి. వట్టిపోయిన పత్తిచేను సాక్షిగా అనంత ఆకాశం కింద నిలవడి తువ్వాలులో గట్టుకున్న పుర్గుమందు డబ్బా ఇప్పిండు. లింగరెడ్డి. తనను పిలుస్తున్నట్లు మొగులు దిక్కు చూసిండు. గటగటా తాగిండు. అవు! తనకు రూడి అయ్యింది. తను సస్తె పేపర్ల రాత్తరు. అందర్కి దెలుస్తది. ఈ ఊల్లె తనదే మొదటి సావయితది. నష్టపరిహారం ఇప్పిత్తె తమకే మొదాలు ఇత్తరు. నా సావు ముచ్చట పేపర్ల ముంగటి వరుకుల అందర్కి ఎర్కయేటట్టు రావాల. నా సావు సర్కారు నజర్లవడాల.

**సాయన్న కడుపులో తిప్పుడు మొదలయ్యింది. కండ్లు గింగిరాలు గొడ్తున్నయ్. కాళ్లు స్వాధీనం తప్పినయ్. దబ్బున కూలవడ్డడు. బొర్లిబొర్లి నేలతల్లి ఒడిలోకి జారుకున్నడు.**

**ఇపుడు**
**ఈ దేశం కొత్త నినాదం**
**జై జవాన్**
**మరే కిసాన్**

●